ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మే 21, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## సన్నవడ్లు పండించే రైతులకే

# 500 బోనస్



- విడతల వారీగా మిగతా ధాన్యానికీ వర్తింపు
- ఎన్డీఎస్ఏ సూచన మేరకే కాళేశ్వరానికి రిపేర్లు
- ప్రాజెక్టు కింది రైతులకు నష్టం కలగనివ్వం
- స్కూళ్ల నిర్వహణకు 'అమ్మ ఆదర్శ కమిటీలు'
- జూన్ 2న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు
- సోనియాతోపాటు ఉద్యమకారులకూ ఆహ్వానం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

హైదరాబాద్, మే 20 : ధాన్యం కొనుగోలు బాధ్యత కలెక్టర్లదేనని రాష్ట్ర మంత్రిమండలి స్పష్టం చేసింది. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనలను అనుసరించి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ఎన్నికల కమిషన్ అనుమతి కోరాలని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీతో పాటు రాష్ట్రం కోసం పోరాడినవారిని వేడుకలకు ఆహ్వానించాలని నిర్ణయించింది. ఎన్నికల కమిషన్ అనుమతితో సోమవారం సాయంత్రం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశమైంది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను సమాచారశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించినట్టు పొంగులేటి వివరించారు. ధాన్యం కొనుగోలు బాధ్యత కలెక్టర్లదేనని సీఎం ఆదేశించారని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు. తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశామని వివరించారు. సన్న వడ్లు పండించే రైతులను

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెట్టాలి: కేటీఆర్



## కవిత కస్టడీ జూన్ 3 వరకు పొడగింపు



## చివరి రోజుల్లో నా తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు: మోదీ

## అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్

- కేజ్రీవాల్ కస్టడీని 14 రోజులు పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్
- ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి
- జూన్ 2న కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉన్న తరుణంలో ఈడీ పిటిషన్






## టీఎస్ ఈసెట్ ఫలితాలు విడుదల



## కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్

- రైతులను దారుణంగా దగా చేసింది.
- సన్నవడ్లకే బోనస్ అని ఎట్లంటరు?
- ప్రభుత్వ దమననీతిని ఎండగట్టాలి..పట్టభద్రుల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు



## 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించిన సిట్



## కవిత కస్టడీ జూన్ 3 వరకు పొడగింపు

ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యు కోర్టు మరోసారి పొడగించింది.

ఇవాళ(సోమవారం) మధ్యాహ్నం రౌస్ అవెన్యు కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవితను తిహార్ జైలు అధికారులు ప్రవేశపెట్టారు. సీబీఐ కేసులో విచారణ జరిపిన అనంతరం కవిత కస్టడీనీ జూన్ 3 వరకు పొడగిస్తున్నట్లు రౌస్ అవెన్యు కోర్టు న్యాయమూర్తి తెలిపారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆమె ప్రస్తుతం తిహార్ జైల్లో ఉంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కవిత పాత్రను ప్రస్తావిస్తూ ఇటీవల ఈడీ చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు ఈడీ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ఈ నెల 24న విచారణ చేపట్టనుంది.

# జూన్ 2న సోనియాతో సభ

**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తవుతుండటంతో ఉత్సవాలు**

**రాష్ట్రం ఇచ్చిన, తెచ్చిన పెద్దలకు సన్మానం చేయాలని మంత్రివర్గం నిర్ణయం**

**సభ, ఉత్సవాలకు అనుమతి కోసం ఈసీకి లేఖ రాయాలని నిర్ణయం**



హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటై పదేళ్లు పూర్తవుతుండటం, రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నేప థ్యంలో.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహి ంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. జూన్ 2న భారీ బహిరంగ సభ నిర్వహించి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీతోపాటు తెలంగాణ ఉద్యమంలో పాలుపం చుకున్న పెద్దలందరినీ పిలిచి సన్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుముతి కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనుంది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన తీర్మానాన్ని రాష్ట్ర మంత్రివర్గం ఆమో దించింది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కూడా ఆ సభకు పిలుస్తామని.. ఈ విషయంలో భేషజాలు లేవని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఏడాదే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించిందని, ఇప్పుడు మళ్లీ నిర్వహిస్తారా?' అని మీడియా ప్రశ్నించగా.. "తెలంగాణ వచ్చి 10 ఏళ్లు అయింది అప్పుడా? ఇప్పుడు అవుతోందా అన్న విషయం అందరికీ తెలుసు.." అని మంత్రి పొంగులేటి బదులిచ్చారు.

**తడిసిన ధాన్యమంతా కొనుగోలు..**

ఇటీవలి అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి చెప్పారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, మద్దతు ధరకు ఒక్క రూపాయి తగ్గించకుండా తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. విపక్షాల మాయమాటలను నమ్మవద్దని పేర్కొన్నారు. యాసంగిలో పండించిన 36లక్షల టన్నుల ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ సేకరించిందని.. దేశంలో, రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా రైతులకు 3 రోజుల్లోపే చెల్లింపులు చేసిందని చెప్పారు. కాగా.. ఒక్క గింజ తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని, ఎక్కడైనా తరుగు తీస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ సమర్పించిందని.. బాధిత రైతులకు పరిహారం చెల్లించాలని నిర్ణయించామని వివరించారు. రైతు భరోసా పథకం ఎప్పుడు ప్రారంభిస్తారని మీడియా ప్రశ్నించగా.. విధివిధానాలను తయారు చేయాల్సి ఉందని చెప్పారు.

**ఆధునిక పాఠశాలలుగా తీర్చిదిద్దుతాం..**

జూన్ 12 నుంచి బడులు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో.. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ స్కూళ్ల నిర్వహణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కమిటీల ఆధ్వర్యంలో నెల రోజుల్లోగా వాటిని ఆధునిక పాఠశాలలుగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకోసం రూ.600 కోట్లను కేటాయించామని.. అడ్వాన్స్‌గా రూ.120 కోట్లను విడుదల చేశామని తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల్లో ప్రధానోపాధ్యాయులు, స్వశక్తి సంఘాల మహిళలు ఉంటారన్నారు. ఈ అంశంపై మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.



# ఇదిగో అక్రమ నిర్మాణం... చర్యలేవి సార్లు?!

**మన్సూరాబాద్, సుష్మా ప్రధాన రహదారిపై సహారా ఎదురుగా భారీ బహుళ అంతస్తు భవన నిర్మాణం**

**నామమాత్రపు అనుమతులు... నిర్మించేదేమో కమర్షియల్ బిల్డింగ్**

**అధికారులకు తెలిసే అంతా జరుగుతోందంటున్న స్థానికులు**

( ఎల్బీనగర్, వార్తా మిర్రర్ )

హయత్ నగర్ సర్కిల్ పరిధిలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన ఎన్ఫోర్స్మెంట్ విభాగం చోద్యం చూస్తోంది. ఎప్పటికప్పుడు అక్రమ నిర్మాణాల గురించి ఆరా తీసి ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాల్సిన న్యాక్ ఇంజనీర్లు మొద్దు నిద్రపోతున్నారు. భవన నిర్మాణదారులు ఇచ్చే మామూళ్ల మత్తులో చైన్ మెన్లు జోగుతున్నారు. దీనితో మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతూ, నామ మాత్రపు అనుమతులను తీసుకొని అక్రమ నిర్మాణాలను, భవన నిర్మాణదారులు యదేచ్ఛగా హయత్ నగర్ సర్కిల్ పరిధిలో కొనసాగిస్తున్నారు. మన్సురాబాద్, సుష్మా థియేటర్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే సహారా ఎస్టేట్ ఎదురుగా సెల్లార్ తవ్వి, భారీ వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ప్రాథమిక దశలోనే నిర్మాణ అనుమతులకు భిన్నంగా నిర్మిస్తే, కట్టడి చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వదిలి వేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణం పై ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందిస్తారా? లేదా అన్నది వేచి చూడాలి.

**భవన నిర్మాణదారుడు వద్ద ఎవరికి ఎంత లంచాలు ముట్టాయో రేపటి కథనంలో... వాస్తవాలకు ప్రతిరూపం వార్త మిర్రర్**



# 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించిన సిట్

ఏపీలోని పలు జిల్లాల్లో పోలింగ్ నేపథ్యంలో జరిగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సిట్ నియామకానికి ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దాంతో ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో సిట్ ను నియమించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పోలింగ్ రోజున, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు జరిపింది. ఈ మేరకు 150 పేజీలతో ప్రాథమిక నివేదిక రూపొందించిన సిట్... ఆ నివేదికను నేడు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు సమర్పించింది. సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్ లాల్ నేడు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను కలిసి నివేదికను అందించారు. పోలింగ్ నేపథ్యంలో... పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో 33 ఘటనలు జరిగినట్టు సిట్ గుర్తించింది. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్ ను పరిశీలించింది. స్థానికులు, పోలీసులను కూడా సిట్ సభ్యులు విచారించారు. కాగా, ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్ లలో కొత్త సెక్షన్లు చేర్చే విషయంలో సిట్ కీలక సిఫారసులు చేసింది. కొత్త ఎఫ్ఐఆర్ లు నమోదు చేయాలా, వద్దా? అనే విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది. చట్ట ప్రకారం నేరాల నమోదు అనే అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్టు సిట్ స్పష్టం చేసింది. మూడు జిల్లాల్లో జరిగిన ఘటనలు తీవ్రమైన నేరాలుగా పరిగణించాలని సిఫారసు చేసింది. నేరాల తీవ్రత మేరకు అదనపు సెక్షన్లు జోడించడంపై ఆదేశాలు ఇచ్చినట్టు వివరించింది. జరిగిన నేరాల్లో డిజిటల్ ఆధారాలను కూడా సేకరించాలని ఆదేశించినట్టు తెలిపింది. కేసుల దర్యాప్తులో తీవ్ర లోపాలు గుర్తించినట్టు వెల్లడించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని సిట్ అభిప్రాయపడింది. క్షేత్రస్థాయి పర్యటనలో బాధితుల నుంచి తమకు విజ్ఞాపనలు వచ్చాయన్న విషయాన్ని కూడా సిట్ తన నివేదికలో పొందుపరిచింది. బాధితుల విజ్ఞాపనలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకుని, నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

# చివరి రోజుల్లో నా తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు: ప్రధాని మోదీ



100 ఏళ్లకు పైగా జీవించిన తన తల్లి చివరి రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తన తల్లి సాధారణ జీవితం గడిపిందన్నారు. 'మోదీ బ్రాండ్' మీద ఆయన పైవిధంగా స్పందించారు. సోమవారం ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... అసలు బ్రాండ్ అంటే ఏమిటో... అది ఎలా పని చేస్తుందో తనకైతే తెలియదన్నారు. ప్రజలు మాత్రం తన జీవితాన్ని, పని తీరును చూస్తున్నారని తెలిపారు. తాను 13 సంవత్సరాలు గుజరాత్ సీఎంగా ఉన్నానని... పదేళ్ళుగా ప్రధానిగా ఉంటున్నానని పేర్కొన్నారు. కానీ తన తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారన్నారు. అలాంటప్పుడు దేశానికి బ్రాండ్ అవసరం లేదన్నారు. తన జీవితం కొంతవరకు భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చునన్నారు. సీఎంగా ఉన్నప్పుడే తనకు 250కి పైగా దుస్తులు ఉన్నాయని మాజీ సీఎం అమర్ సింహ చౌధరి ఆరోపించారని గుర్తు చేసుకున్నారు. తనపై చేసిన ఆ ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అయినప్పటికీ, రూ.250 కోట్లు దోచుకునే సీఎం కావాలా? 250 జతల దుస్తులు ఉన్న ముఖ్యమంత్రి కావాలా? అని తాను ప్రజల ముందుకు వెళ్లానని తెలిపారు. అలాంటి సమయంలో ప్రజలు తనకే ఓటు వేశారన్నారు.




# 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించిన సిట్


ఏపీలోని పలు జిల్లాల్లో పోలింగ్ నేపథ్యంలో జరిగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సిట్ నియామకానికి ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దాంతో ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో సిట్ ను నియమించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పోలింగ్ రోజున, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు జరిపింది. ఈ మేరకు 150 పేజీలతో ప్రాథమిక నివేదిక రూపొందించిన సిట్... ఆ నివేదికను నేడు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు సమర్పించింది. సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్ లాల్ నేడు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను కలిసి నివేదికను అందించారు. పోలింగ్ నేపథ్యంలో... పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో 33 ఘటనలు జరిగినట్టు సిట్ గుర్తించింది. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్ ను పరిశీలించింది. స్థానికులు, పోలీసులను కూడా సిట్ సభ్యులు విచారించారు. కాగా, ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్ లలో కొత్త సెక్షన్లు చేర్చే విషయంలో సిట్ కీలక సిఫారసులు చేసింది. కొత్త ఎఫ్ఐఆర్ లు నమోదు చేయాలా, వద్దా? అనే విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది. చట్ట ప్రకారం నేరాల నమోదు అనే అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్టు సిట్ స్పష్టం చేసింది. మూడు జిల్లాల్లో జరిగిన ఘటనలు తీవ్రమైన నేరాలుగా పరిగణించాలని సిఫారసు చేసింది. నేరాల తీవ్రత మేరకు అదనపు సెక్షన్లు జోడించడంపై ఆదేశాలు ఇచ్చినట్టు వివరించింది. జరిగిన నేరాల్లో డిజిటల్ ఆధారాలను కూడా సేకరించాలని ఆదేశించినట్టు తెలిపింది. కేసుల దర్యాప్తులో తీవ్ర లోపాలు గుర్తించినట్టు వెల్లడించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని సిట్ అభిప్రాయపడింది. క్షేత్రస్థాయి పర్యటనలో బాధితుల నుంచి తమకు విజ్ఞాపనలు వచ్చాయన్న విషయాన్ని కూడా సిట్ తన నివేదికలో పొందుపరిచింది. బాధితుల విజ్ఞాపనలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకుని, నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.


# అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్

**కేజ్రీవాల్ కస్టడీని 14 రోజులు పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్**

**ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి**


**జూన్ 2న కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉన్న తరుణంలో ఈడీ పిటిషన్**



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. ఆయన కస్టడీని 14 రోజులు పొడిగించాలని కోరింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఆయన జూన్ 2న కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కస్టడీని పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. మద్యం పాలసీ కేసులో ఈడీ ఆయనను మార్చి 21న అరెస్ట్ చేసింది. కేంద్ర ఏజెన్సీ గతవారం మద్యం పాలసీ కేసులో అదనపు ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిందితులుగా పేర్కొంది. ఓ సిట్టింగ్ ముఖ్యమంత్రి, ఓ రాజకీయ పార్టీ మనీలాండరింగ్ ఆరోపణలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి.

# కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:మే20:పట్టణ 32వ వార్డు భీష్మ నగర్ కి చెందిన మత్స్య కార్మికుడు బి అర్ ఎస్ కార్యకర్త కొంద్ర విద్యాసాగర్ గత వర్షాకాలం లో చేపల వేట కు వెళ్లి వరద లో చిక్కుకొని మరణించగా బి అర్ ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువగల చెక్కును ఈరోజు బి అర్ ఎస్ పార్టీ కార్యలయం మోతే రోడ్డు లో వారి భార్య కొంద్ర జమున కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన బిఆర్ ఎస్ కార్యక ర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ బిఆరెస్ పార్టీ అని రాష్ట్రం లో 60 లక్షల పైచిలుకు మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని జగిత్యాల నియోజకవర్గ లో 50 వేల మంది పైగా సభ్యత్వం తీసుకున్నారు అని అన్నారు. బలమైన కార్యకర్తలు గల పార్టీ బిఆరెస్ పార్టీ అని అన్నారుబి అర్ ఎస్ పార్టీ ప్రమాద భీమా సభ్యత్వము ఉండడం వల్ల వారి కుటుంబానికి 2 లక్షలు అందజేయటం జరిగింది అని కుటుంబానికి కొంత ఆర్థికంగా భరోసా గా ఉంటుంది అని అన్నారుఇప్పటి వరకు 25 మందికి పైగా ఇన్స్యూరెన్స్ చెక్కులు అందజేయటం జరిగింది అని అన్నారుబి అర్ ఎస్ పార్టీ చురుకైన కార్యకర్త నీ కోల్పోవడం భాధాకరం అని అన్నారు. కొంద్ర జమున కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లప్పుడూ పార్టీ పరంగా అండగా ఉంటామని అన్నారుమత్స్య కార్మికుల వృత్తి చాలా సాహసోపేతం తో కూడుకున్నది అని అన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమం కోసం కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. మిషన్ కాకతీయ,ఉచిత చేప పిల్లల పంపిణీ,లైవ్ జాకెట్లు,వ్యాన్ లు, మోపెడ్ లు ఇవ్వడం జరిగింది అని,చెరువులకు హద్దులు సైతం గుర్తించడం జరిగిందని అన్నారు.కుల వృత్తులు,సంఘాల అభివృద్ధికి నిదులు కేటాయింపు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులకు కొంద్రా జమున



విద్యాసాగర్ కుటుంబ పక్షాన ధన్యావాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరే గంగమల్లు,సంఘం అధ్యక్షులు శంకర్,మోతే మాజీ సర్పంచ్ జుంభర్తీ శంకర్కా మాజీ కార్యదర్శి నర్సయ్య,వార్డు యూత్ అధ్యక్షులు బింగి శేఖర్ నాయకులు లింగారెడ్డి సిరికొండ మహేష్ రాజేష్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# విఆర్‌ఏల సర్దుబాటుకు జిఓ సవరణ చేయాలని వినతి

### సీఎం దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి హామీ

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:మే20: గత ప్రభుత్వం విఆర్ఏ ల సర్దుబాటు కోసం ఇచ్చిన జి ఓ 81 85 98 ద్వారా 55 సంవత్సరాల వయస్సు పై బడి 61 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న 2500 మంది పూర్వ విఆర్ఏ లకు అన్యాయం జరిగిందిని దీన్ని సవరణ చేసి మ సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. ఈమేరకు సోమవారం పూర్వ విఆర్ ఏ లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఇందిరా భవన్ లో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారుఒక్క నెల జీతం తీసుకోకుండానే, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 500 మంది రిటర్మెంట్ అయి రోడ్డున పడ్డారని మరి కొద్ది రోజుల్లో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా వందల మంది రిటర్మెంట్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని వాపోయారు ఎక్కువ మంది అందరూ దళితులే ఉన్నారని అందులో, 55 61 పూర్వ విఆర్ ఏ ల్లో చాలా మంది తీవ్ర అనారోగ్య సమస్యల తో బాధ పడుతున్న మెడికల్ ఇన్వాలిడేషన్ పెట్టుకొనే అవకాశం లేక ఇతర ఆర్థిక వనరులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో తిన్నాడనికి తిండి లేకుండా రోడ్డున పడ్డామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల జరిగిన అన్యాయన్నీ నేటి ప్రజా ప్రభుత్వం లో ఇట్టి సమస్య పై మరో సారి ఆలోచన చేసి జిఓ 81 ను సవరణ చేసి కొత్త జిఓ తెచ్చి 55 ఏళ్ల వయస్సు పై బడి 61 ఏళ్ల వయస్సు లోపు ఉన్న వారి స్థానంలో వారసులకు వారి స్థానంలో ఉద్యోగం వచ్చే విధంగా అవకాశం కల్పించాలని విన్నవించారుసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 55 నుండి 61 వయస్సు గల పూర్వ విఆర్ ఏ లకు



అన్యాయం జరిగిందన్నారు. ప్రమోషన్ పొంది ఒక్క నెల జీతం తీసుకోకుండా వి ఆర్ ఎస్ గా 30 ఏళ్ళు పని చేసిన అనుభవం ఉన్న ప్రమోషన్ పొందరనే కారణంతో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా రిటర్మెంట్ అవడం చాల బాధాకరమని పేర్కొన్నారుపూర్వ విఆర్ ఏ ల సమస్య లను పరిష్కరించడానికి ప్రభుత్వం ఐఏఎస్ ల తో కూడిన కమిటీ నియమించిందని ఆ కమిటీ నిర్ణయం ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు మరో సారి ఇట్టి సమస్య ను సీఎం దృష్టికి తీసుకవెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు

# కొండగట్టులో 3రోజులు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

### జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 20: ఈనెల 30 నుండి నుండి జూన్ 1 వరకు మూడు రోజులు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా క్షేత్ర సంప్రదాయ సారముగా హోమ పూజ అర్చనాది సేవలతో పాటు ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు ఈ సందర్భంగా జయంతోత్సవము ఆహ్వాన ప్రతులను పోస్టర్ ను కలెక్టర్ సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. శ్రీ హనుమాన్ జయంతి రోజు వారి కార్యక్రమ వివరాలు 29 సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు యగశాల శుద్ధి పుణ్యాహవచనం, అఖండ దీపస్థాపన30 న ఉదయం 6 గంటలకు యగశాల శుద్ధి పుణ్యాహవచనం, అంకురార్పణ అఖండ దీపస్థాపన స్వస్తి వాచనము రక్షాబంధనము ఋత్విక్ వరణము అరుణి మధనము దేవతాహ్వానము, అగ్ని ప్రతిష్ట హవనము అభిషేకములు ధ్వజారోహణము నవగ్రహ స్థాపన పారాయణాలు నైవేధ్యము, తీర్థ ప్రసాద వినియోగము సాయంత్రం 5 గంటలకు హోమము, మహా నైవేధ్యము మంత్ర పుష్పము తీర్థ ప్రసాద వినియోగము సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు మే 31 న ఉదయం 9 గంటలకు హోమము నవగ్రహ ఆరాధన సుందరకాండ పారాయణము అభిషేకము సహస్రనామార్చన మహానివేదన మంత్రపుష్పము తీర్థ ప్రసాద వినియోగము సాయంత్రం 5 గంటలకు కుంకుమార్చన సహస్రనామార్చన పుష్పాలతో పారాయణాలు హోమము, మహానివేదన తీర్థ ప్రసాద వినియోగము సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని తెలిపారు జూన్ 1న ఉదయం 3 గంటలకు తిరుమంజనము మరియు ద్రావిడ ప్రబంధ పారాయణములు ఉదయం 9 గంటలకు హవనము శ్రీస్వామి వారికి పంచామృత క్షీరాభిషేకం సహస్రనాగవల్లి అర్చన ఉదయం 10 గంటలకు తులసి అర్చన హోమము మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి



స్నపన తిరుమంజనము, ఊయల సేవ మంత్ర పుష్పము, మహానివేదన తీర్థ ప్రసాద వినియోగము సామూహిక భజన సాయంత్రం 5 గంటలకు ఆరాధన సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అమ్మవారి కుంకుమార్చన ఓడిబియ్యముసాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు సహస్ర దీపాలంకరణ సాయంత్రం 9 గంటలకు గరుడ వాహన సేవ సాయంతరం 3 గంటల 30 నిమిషాలకు కంకణోద్వాసనమంత్రపుష్పముమహదశీర్వాదము సామూహిక భజన తీర్థ ప్రసాద వినియోగం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర కలెక్టరేట్ ఏ ఓ హన్మంత రావు కొండగట్టు ఆలయ ఈ ఓ. చంద్ర శేఖర్ డిప్యూటీ ఈ ఓ అంజయ్య పాల్గొన్నారు

# యాదాద్రి భక్తులకు
# డ్రెస్ కోడ్ తప్పనిసరి.. జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి..

**నిత్య కళ్యాణం, హోమం, జోడు సేవలు, శ్రీ సుదర్శన నరసింహ హోమం, సత్యనారాయణ స్వామి వ్రతాలు, తదితర అర్జిత సేవలలోనే డ్రెస్ కోడ్ అమలు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు ఇకనుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి కానుంది. నరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించే నియమం జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది.యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయంలో ఇప్పటికే ఆలయ ఈవోతోపాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు చేపట్టాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. నిత్య కల్యాణం, హోమం, జోడు సేవలు, శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నియమాన్ని అమలు చేయనుంది.తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రిలో కూడా భక్తుల వీఐపీ బ్రేక్ దర్శనానికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం క్యూలైన్‌లో వచ్చే భక్తులకు ఈ నియమం నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి డ్రెస్ కోడ్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కాగా, ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంచేందుకే ఇలాంటి నియమాలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు, బోర్డులోనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఫోన్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈవో భాస్కర్ రావు తెలిపారు. జూన్ 1వ నుంచి అమలయ్యే సంప్రదాయ వస్త్రధారణకు భక్తులందరూ సహకరించాలని ఆయన కోరారు.



## జిఎంఆర్ ట్రస్ట్ శిక్షణ కేంద్రాన్ని వనవాసి కళ్యాణ పరిషత్ అఖిల భారత ఇతరక్ష ప్రముఖ్ గిరీష్ సందర్శన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 20 : రాయికల్ పట్టణంలోని జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న వృత్తి విద్యా సర్టిఫికెట్ కోర్స్ లో నైపుణ్యం పొందుతున్న ట్రస్ట్ విద్యార్థులని వనవాసి కళ్యాణ పరిషత్ అఖిల భారత ఇతరక్ష ప్రముఖ్ గిరీష్ గిరిజన గ్రామాల పర్యటనలో భాగంగా సోమవారం రోజు ట్రస్ట్ ని పర్యవేక్షించి ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతూ ఉపాధి చెందిన విద్యార్థులతో సమావేశమై వారి బాగోగులు ట్రస్ట్ నిర్వహణతో వారికి చేకూరిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సుప్రీం కోర్టు అడ్వకెట్ శైన్ జీ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కేంద్ర సింగ్, డా.రాజారెడ్డి, కల్లెడ ధర్మపురి, ట్రస్ట్ ప్రిన్సిపల్ మహేష్, టీచర్ నాగేందర్, ప్రమోద్, వనవాసి గిరిజన నాయకులున్నారు.




## నృత్య కారిని అంజనశ్రీ కి ఆర్థిక సాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 20 : రాయికల్ పట్టణానికి చెందిన బాల నృత్యకారుని బొమ్మ కంటి అంజన శ్రీ కి విశ్వశాంతి ఉన్నత పాఠశాల అధినేత మచ్చ గంగాధర్ ఆర్థిక సాయం అందజేశారు. వికలాంగురాలు అయినప్పటికీ సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మండల జిల్లా రాష్ట్ర ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేసిన అంజన శ్రీ కి అండగా ఉండేందుకు తాను ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు విశ్వశాంతి అధినేత మచ్చ గంగాధర్ తెలిపారు. నాట్య కళాకారుని సుధా చంద్రన్ ను ఆదర్శంగా తీసుకొని కూచిపూడి నాట్యంలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న అంజన శ్రీ కి తన వంతు సహకారం అందివ్వడం జరుగుతుందని మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి అంజనా శ్రీ కళల్లో మరింత రాణించే విధంగా అండగా ఉండేందుకు ఆర్థిక సాయం అందివ్వాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అంజనా శ్రీ తండ్రి నాగరాజుకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.

## 21న బి ఆర్‌ఎస్ నియోజకవర్గస్థాయి పట్టబద్రుల ఎన్నికల సన్నాక సమావేశం

మిర్యాలగూడ, మే 20:-( వార్త మిర్రర్) నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజవర్గ స్థాయి ఉపఎన్నికల సన్నాహక సమావేశం ఈ నెల 21 సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎస్వి గార్డెన్స్ లో ఏర్పాటు చేసినట్టు పార్టీ జారి చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీ రామారావు కెటీఆర్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నారని తెలిపారు. మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ నియోజక వర్గ పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ, అన్నీ మండలాల కమిటీ అధ్యక్షులు, కార్యవర్గం, గ్రామ, టౌన్ వార్డుల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, రైతు విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, యువజన విభాగం, విధ్యార్థి విభాగం, బిసి విభాగం, ఎస్సి విభాగం, ఎస్టి విభాగం, మైనారిటీ, సోషల్ మీడియా విభాగాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నియోజకవర్గ బిఆర్ఎస్ అభిమానులు సకాలములో హాజరై సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## ఓయూలో స్విమింగ్ పుల్ ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 20 : ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను సోమవారం ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ..సత్యనారాయణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు ,ప్రొపెసర్స్ , ఉద్యోగులు నిబంధనల ప్రకారం వ్యహరిస్తు స్విమింగ్ పుల్ లో ముందుకు పోవాలని సూచించారు. అన్ని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫుల్ ను సకల సౌకర్యాలతో అందుబాటులో తెచ్చామన్నారు. కార్యక్రమంలో స్విమింగ్ ఫుల్ ఉద్యోగులు , గార్డ్స్ పాల్గొన్నారు.

# గోపులాపూర్
# జంట హత్య కేసులో వీడిన మిస్టరీ నిందితుల అరెస్ట్

## జగిత్యాల డిఎస్ పి రఘు చందర్



16 05 2024 గురువారం అర్ధరాత్రి అందాద 11.30 గంటలకు గోపులాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్ మరియు జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు జికూరి పవన్ మొగిలిపాల రాజేందర్ బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం ఏ మనోజ్ చింతల శేషు మరియు చొప్పరి అజయ్ అనే ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్ మరియు అతని బాబాయ్ కొడుకు దీటి మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు మరియు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయగా శ్రీనివాస్ అక్కడే చనిపోయాడు తీవ్రంగా గాయపడిన మహేష్ ను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు దీనిపై బుగ్గారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ అక్క అటికేటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు కేసు దర్యాప్తు లో భాగంగా వివరాలు ఇలా ఉన్నాయి గోపులాపూర్ గ్రామంలో దీటి తార మరియు ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య మరియు అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్లు ఉంటున్న ఇంటిని కొన్నారు కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి, ఆమె కొడుకులు నాగరాజు మరియు నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది 2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది. అప్పటినుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి. తేది 12.05.2024 రోజు జగిత్యాల లో ఉంటున్న బుర్ర లక్ష్మి నాగరాజు వెంకటమ్మ పూజ మరియు నవీన్ లు ఎల్లమ్మ పట్నాల గురించి గోపులాపూర్ గ్రామంలోని తమ ఇంటికి వచ్చి ఉంటున్నారు తేదీ 16 05 2024 రోజు రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార కొడుకు శ్రీనివాస్ మరియు దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్ మరియు అతనికి సహకరిస్తున్న దేటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్ మొగిలిపాల రాజేందర్ బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం మనోజ్ చింతల శేషు మరియు చొప్పరి అజయ్ లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును మహేష్ ను చంపాలని ఉద్దేశంతో వారు ఇంటి వద్ద ఉన్నది చూసి పై వారందరూ ఆ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ చనిపోయాడు ఈరోజు బుగ్గారం ఎక్స్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళు తుండగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైపులు, కర్రలు ఒక కారు రెండు మోటార్ సైకిళ్లు ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఇట్టి గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి నాగరాజు వెంకటమ్మ మరియు పూజ లపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయి అని డీఎస్పీ తెలియజేశారు ఈ ప్రెస్ మీట్ ధర్మపురి సర్కిల్ ఆఫీస్ లో నిర్వహించగా ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి మరియు బుగ్గారం ధర్మపురి వెల్గటూరు గొల్లపల్లి ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## ::: బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్

మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ బాబు తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలోని సుద్దాల, కాంచనపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మంగళవారం ఆయన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి జరిగిన వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, వారికి అండగా ఉంటామని ధైర్యం చెబుతూ, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆత్కూరి రాజబాపు ఇంట్లోకి కాంగ్రెస్ నాయకులు అక్రమంగా చొరబడి, రాజబాబు అతని భార్య, తల్లిదండ్రులు, తమ్ముడు దాడి చేశారని, అదేవిధంగా చెన్నూర్ మండలం కాంచనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కందుగుల విజయ్ పై సైతం కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడి, అడ్డుకున్న అతని తల్లి విమల పై సైతం దాడి చేసి, తీవ్రంగా గాయపరచారని తెలిపారు. ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడటం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల ఎంపీపీ మంత్రిబాబు, జడ్పిటిసి మోతే తిరుపతి, సుద్దాల గ్రామ సర్పంచ్ రవి గౌడ్, నాయకులు పొన్నం హరీష్ లు పాల్గొన్నారు.





# మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్ హరిబాబు

మిర్యాలగూడ, మే 20:-( వార్త మిర్రర్) నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నిక ఈ నెల 27న జరగనుండగా మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు సోమవారం పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలో సుమారు 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలోని 509, 510 నెంబర్ పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడలోని 511, 512, 513 నెంబర్ పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాల్లగడ్డలోని 515, 516, 517 కేంద్రాలు, నాగార్జున డిగ్రీ కళాశాలలోని 518, 519 కేంద్రాలు, ఈదులగూడలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలోని 520, 521కేంద్రాలను మౌలిక వసతులు పరిశీలించారు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కల్పించిన సౌకర్యాలను కొనసాగించాలని కోరారు. అదే విధంగా ఈదులగూడ, సుందర్ నగర్, చైతన్య నగర్ లలో ఎమ్మెల్సి పోలింగ్ స్లిప్పుల పంపిణీ పరిశీలించి పంపిణీ చేశారు. ఆయన వెంట బిఎల్ఓ, అంగన్వాడీ టీచర్ బి.పార్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

# మందమర్రి ఏరియాను బతికించండి

## హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్




మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి ఏరియాలోని గనులు ఒక్కొక్కటిగా మూతపడుతుండతో మందమర్రి ఏరియా భవిష్యత్తు అంధకారంగా మారిందని, నూతన బొగ్గు గనులను ప్రారంభించి, ఏరియాను బతికించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటికే కేకే 1, ఆర్కే 1ఏ గనులు మూతపడ్డాయని, త్వరలోనే ఆర్కేపి ఓసిపి సైతం మూతపడుతుందని, ఇలా ఏరియాలో గనులన్నీ ఒక్కొక్కటిగా మూతపడడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. వెంటనే ఏరియా పరిధిలోని కేకే 6, శ్రావణపల్లి ఓసిపి లను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా 50,60 సంవత్సరాలు నడవాల్సిన భూగర్భ గనులను ఓసిపి లుగా మార్చాలనే దురాశ తోనే భూగర్భ గనులను మూసివేస్తున్నారన్నారు. ఆర్కేపి ఓసిపి ని ప్లానింగ్, ప్రణాళికలు లేకుండా మధ్యలో నిలిపివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్కేపి ఓసిపి సంబంధించిన ప్లానింగ్ లోపాలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త గనులు, కొత్త కార్మికులను తిరిగి తీసుకోకుంటే సింగరేణి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. గతంలో జిపి రావు హయాంలో పరుగు పందెం పెట్టి తీసుకున్న కార్మికులు ప్రస్తుతం రిటైర్మెంట్ కు వచ్చారని, 40 సంవత్సరాల తర్వాత మరల తిరిగి పరుగు పందెం ద్వారా నూతన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, అధ్యక్షుడు జక్కుల నారాయణ, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్, కేంద్ర కమిటీ నాయకుడు వెల్ది సుదర్శన్, నాయకులు అనిల్ రెడ్డి, దుర్గం లక్ష్మణ్, గౌస్, చొప్పరి రామస్వామి, నవీన్ లు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలి: జేపీసీ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 20 : రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. గత 25 నుండి 30 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలకు పనిచేస్తూ, కుటుంబాలను సరిగా పోషించుకోలేని స్థితిలో ఉన్నామని ఉద్యోగులు అవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సూర్యచందర్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని విన్నవించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో సమర్థ వంతులైన వ్యక్తులను విసి లుగా నియమించాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ గత మూడేళ్లుగా అనేక అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. గతంలో ఉన్న వైస్ చాన్స్ లర్ ప్రతి సంవత్సరం రూ.1500 ఇంక్రిమెంట్ రూపంలో చెల్లిస్తే ప్రస్తుత విసి దానిని ఆపివేసి కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఉద్యోగుల పొట్ట కొట్టదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రావాల్సిన ఈపీఎఫ్ డబ్బులు రాకుండా ఉద్యోగులను కోర్టులో చుట్టూ తిప్పి ముప్పు తిప్పలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలలో నెలకొన్న ఖాళీలలో స్థానికంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా, 375 పోస్టులను టీఎస్పీఎస్సీకి లోపాయికారి ఒప్పందం చేసి, స్వయం ప్రతిపత్తిని కాల రాశారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులను పరిపాలనాపరమైన పోస్టుల్లో ఉంచకూడదన్నారు. అన్ని అర్హతలు కలిగిన మంచి వ్యక్తిగా వీసీ నియమించాలని కోరారు. సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్ అడ్ల అంజయ్య, కన్వీనర్ డాక్టర్ వీరేశం, కో కన్వీనర్ చేర్యాల శ్రీనివాస్, ప్రెసిడెంట్ కట్టా వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, జనరల్ సెక్రటరీ అరుణ్ కుమార్ చేతన్ ,రామ్మోహన్ చైర్మన్ సూర్య చందర్, వైస్ చైర్మన్ ఎడ్ల అంజయ్య, కన్వీనర్ వీరేశం, కో కన్వీనర్ చేర్యాల శ్రీనివాస్, అధ్యక్షుడు కట్ట వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, తక్కళ్ళ చేతన్, వైస్ ప్రెసిడెంట్స్ కె. శ్రీకాంత్, యారాల రాజేష్, మైలారం రాముతో పాటు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



# నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు సిపిఐ(ఎం) మద్దతు

మిర్యాలగూడ, మే:- 20 (వార్త మిర్రర్) : పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఎం మద్దతు ఇస్తున్నామని సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర పార్టీ నిర్ణయించిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా, ఇప్పుడు కూడా బీజేపీని ఓడించటం కోసం ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని,పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలనీ, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) పిలుపు నిస్తుందని అన్నారు.వారితో పాటు దేవీలాల్, సతీష్ ఉన్నారు



# రిటైర్డ్ కార్మికులకు 10 లక్షలు ఏరియర్స్ చెల్లించాలి

మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి వ్యాప్తంగా గ్రాట్యూటీ చెల్లింపులో అన్యాయాన్ని గురైన రిటైర్డ్ కార్మికులకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరాం సింగ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రాట్యూటి చట్టాలను సవరిస్తూ, పది లక్షల నుండి 20 లక్షల గ్రాట్యూటి పరిమితి పెంచుతూ 2018లో పార్లమెంట్ లో ఆమోదించగా, ప్రభుత్వ అధికారులకు 2016 నుండి, కోలిండియా, సింగరేణి అధికారులకు 2017 నుండి పెంచిన 20 లక్షల గ్రాట్యూటి ని అమలు చేస్తున్నారని తెలిపారు. కానీ 2016 నుండి 2018 వరకు రిటైర్డ్ అయిన కార్మికులకు పెరిగిన గ్రాట్యూటి చెల్లించలేదని, దీంతో సింగరేణివ్యాప్తంగా 3816 మంది రిటైర్డ్ కార్మికులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ చట్టం ఉద్యోగులందరికీ ఒకే విధంగా ఉంటుందని, బొగ్గు పరిశ్రమల అధికారులు చెల్లించి, కార్మికులకు ఇవ్వకపోవడం తీవ్రమైన వివక్ష అని ఆరోపించారు. ఈ సమస్యపైన యూనియన్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వెంటనే యాజమాన్యం స్పందించి, రిటైర్డ్ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అధికారుల చెల్లించి కార్మికులు చెల్లించకపోవడం సరైనది కాదని, వెంటనే రిటైర్డ్ కార్మికులకు 20 లక్షల రూపాయల పెరిగిన గ్రాట్యూటి చెల్లించాలని కోరారు. సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సైతం ఈ సమస్యపై చొరవ చూపాలని కోరారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, బెల్లంపల్లి ఏరియా నాయకులు డి చంద్రమౌళి, వి వెంకటస్వామి, పాషా, జిల్లా నాయకులు ఓ జీవరత్నం, జి గంగయ్య, పొంతం యాదగిరి, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఎండి హసన్, ఎస్ సదానందం, బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, ఎం నరసింహ, కొత్తూరు నారాయణ, ఎస్కే ఇమామ్ లు పాల్గొన్నారు.

# నూతన తారాగణంతో... విశాఖలో ఓ సినీ "దర్శిని" -ఓ అద్భుతం



విశాఖపట్నం వార్త మిర్రర్ : సినిమా మన జీవితంలో ఒక అద్భుతం ఒక కొత్త సినిమా నిర్మించే ప్రతి ప్రయత్నాన్ని అభినందించాల్సిందే సినిమా రాజధానిగా పేరు తెచ్చుకుంటున్న విశాఖ లో సినిమాలు ఎక్కువగా ప్రారంభిస్తున్న సందర్భం ఎక్కువ. ఈ దశలో నూతన తారాగణంతో వికాస్, శాంతి జంటగా డాక్టర్ ప్రదీప్ అల్లు దర్శకత్వంలో వి4 సినీ క్రియేషన్స్ బ్యానర్ పై డాక్టర్ యల్. వి. సూర్యం నిర్మాతగా తెరకెక్కిన సినిమా దర్శిని. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులను కనువిందు చేసేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో సుమారు వంద థియేటర్లో ఈనెల 17 న విడుదలై ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంతోష్ (వికాస్) ప్రియా (శాంతి) తమ ఫ్రెండ్ తో కలిసి డాక్టర్ దర్శని ఇంటికి వస్తారు. ఇంతకీ, ఈ డాక్టర్ దర్శని ఎవరు, భవిష్యత్తులో ఏం జరుగుతుందో ముందే చూడగలిగే ఒక టెక్నాలజీ కనిపెట్టింది ఎవరు, భవిష్యత్తును చూపించే టెక్నాలజీని దర్శకుడు ఇక్కడ ఆవిష్కరించిన తీరు ఈ చిత్రంలో గొప్ప విషయం. ఈ టెక్నాలజీ కారణంగా సంతోష్ – ప్రియా జీవితాల్లో చోటు చేసుకున్న నాటకీయ సంఘటనలు ఏమిటి, ఇంతకీ, సంతోష్ – ప్రియా ప్రేమ వ్యవహారం ఎలా సాగింది, ఈ మధ్యలో వాళ్ళకు ఎదురైన ఇబ్బందులు ఏమిటి అనేది ముఖ్య కథ. ఈ సినిమాలో హీరోగా నటించిన వికాస్ తన డైలాగ్ డెలివరీ, తన బాడీ లాంగ్వేజ్ తో అలాగే, కొన్ని ఎమోషనల్ అండ్ సస్పెన్స్ సీక్వెన్స్ స్ లో చాలా బాగా నటించాడు. మరో ప్రధాన పాత్రలో నటించిన వెంకట సత్య ప్రసాద్ ప్రేక్షకులకు గుర్తుండే పాత్ర. ఇక సింగూరు వినోద్ తన పాత్ర పరిధిలో నటించాడు హీరోయిన్ శాంతి హోమ్లీ లుక్స్ లో ఉన్నప్పటికీ నటన పరంగా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా లేదు. అయితే నూతన కథాంశం పరంగా పర్వాలేదు. ఇలా బడ్జెట్ సినిమా తీసినప్పుడు ఒకటికి పదిసార్లు ఆలోచించి తీయాలి. కొన్ని లోపాలున్నా ఇదొక మంచి ప్రయత్నం ఎందుకంటే థియేటర్లకి జనం వచ్చే సంస్కృతి కనుమరుగవుతున్న ఈ తరుణంలో ఈ రంగానికి సినీ యువత వచ్చి ప్రేక్షకులను పెంచేందుకు కృషి చేయాలి. ఇక దర్శకుడుగా డాక్టర్ ప్రదీప్ అల్లు కథా పరంగా విజయం సాధించాడు కాని కథనం విషయంలో ఇంకా జాగ్రత్త తీసుకొని ఉండాల్సింది. దర్శిని 2 కి ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిది ముఖ్యంగా హీరోయిన్ విషయంలో పునరాలోచన జరగాలి ఫోటోగ్రఫీ పర్వాలేదు నేపథ్య సంగీతం బాగుంది. పాటలు చాలా బాగున్నాయి. ఎడిటింగ్ సోసోగా ఉంది ఇంకా బాగా చేయాలి. ఇక ఈ చిత్రాన్నికి ఓటీటిలో మంచి ఆదరణ లభించే అవకాశం మెండుగా ఉంటుంది ఎందుకంటే ఈ కొత్త పాయింట్ తో ఉన్న కథాంశాన్ని ఓటీటి ప్రేక్షకులు తప్పకుండా చాలా బాగా ఆదరిస్తారు అక్కడ విజయం సాధించి తీరుతారు దర్శిని 2 కి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇక నిర్మాత యల్.వి. సూర్యం ఇటువంటి చిత్రాలను నిర్మించి అందరికీ ఆదర్శం కావాలి. అందరూ కొత్త వారే అందులోనూ అందరూ విశాఖ వారే కావడం మరీ విశేషం. తెలుగు సినీ ప్రేక్షకులు ప్రతీ ఒక్కరూ "దర్శిని" చిత్రాన్ని చూసి ఆదరించండి.

# అక్రమ మద్యాన్ని పట్టుకున్న సిద్దిపేట టాస్కోఫోర్స్, చిన్నకోడూర్ పోలీసులు



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 20 సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాముని పట్ల గ్రామంలో గౌరిశెట్టి శ్రీనివాస్ తన కిరాణా షాప్ లో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాపు నడుపుతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, సిద్దిపేట రూరల్ పోలీసులు కలసి రైడ్ చేసి 21 లీటర్ బీరు బాటిల్లు, విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.రాముని పట్ల గ్రామంలో కోటగిరి పరుశరాములు తన తన హొటల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,చిన్న కోడూరు పోలీసులు వెళ్లి రైడ్ చేసి 2.700 మీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఇండ్లలో, హొటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే, మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నగరంలో ఘనంగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు వర్ధంతి వేడుకలు



సికింద్రాబాద్,వార్త మిర్రర్ మే 20.... ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి కార్యక్రమం నగరంలో ఘనంగా నిర్వహించారు.ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి సందర్భమంగా అసెంబ్లీ ముందున్న ప్రకాశం పంతులు విగ్రహానికి పలువురు సామాజికవేత్తలు, ప్రముఖులు ప్రజలు, పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రకాశం సంస్థ ఆదర్యం లో ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పంతులు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆశయాలు, ఆలోచనలకు ఈతరము వారే కాదు తరువాత తరం వారు కూడా స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని స్ఫూర్తిగా పరిగణిస్తూ ఈ సంస్థకు ప్రభుత్వం అన్నివిధాల సహాయ సహకారాలకు అందజేస్తుందని మంత్రి హామి ఇచ్చారు. ఈ సందర్భంగా పంతులు మనవడు టంగుటూరి గోపాల కృష్ణ ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్ రావు, సంస్థ ప్రధాన సలహాదారుడు ఎమ్మెల్సీ సురభి వాని దేవి, వేణుగోపాల చారి, డాక్టర్ మోహన్ రావు, రాజశేఖర్, వాణి ప్రదీప్, నిరంజన్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టంగుటూరి శ్రీరామ్ మాట్లాడుతూ మిలటరీ బీటాషు సైన్యం యొక్క స్వీకరించిన మరియు రజాకార్ల సైన్యము వందనాలు స్వీకరించిన ఏకైక తెలుగు తేజము ప్రకాశం పంతులు అని పేర్కొన్నారు.

# దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్‌గా రాము చౌహాన్





దేవరకొండ మే 20 వార్త మిర్రర్ : దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ నూతన మేనేజర్ సపవత్ రాము చౌహాన్ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం నాడు స్థానిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దేవరకొండ బ్రాంచ్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిఠాపురం నుండి బదిలీపై దేవరకొండ బ్రాంచ్ కి విచ్చేసిన నూతన బ్రాంచ్ మేనేజర్ సపవాత్ రాము చౌహాన్ కు దేవరకొండ ఎల్ఐసి ఏజెంట్లు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎల్ఐసి కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన రాము చౌహాన్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం కార్యాలయంలో ఏజెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ లో బ్రాంచ్ మేనేజర్ గా సేవలందించడం చాలా గర్వంగా ఉందని, నేను పుట్టిన నెలలో నా విధులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. చందంపేట మండలం

తెల్ దేవర్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తినే అని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సేవలందిస్తూ హైదరాబాద్ లో కూడా పనిచేశానని పనిచేసిన ప్రతిచోట్ల బ్రాంచ్ ను అభివృద్ధి పథంలో నడపడానికి తనవంతు కృషి చేశానని ఆయన తెలిపారు. ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గం బ్రాంచ్ని తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిల్పాలన్న దృడ సంకల్పంతోనే బాధ్యతలు చేపట్టానని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఏజెంట్లు పాలసీల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని పాలసీ యొక్క స్కీములను వారి వారి కుటుంబ సభ్యులతో సన్నితంగా వివరించాలని ఆయన తెలిపారు. పాలసీదారులు వారి యొక్క ప్రీమియం పాలసీని సకాలంలో చెల్లించాలని ఏజెంట్లు వారికి తెలియజేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆల్ ఇండియా నాయకులు గాజుల రాజేష్ బ్రాంచి అధ్యక్షులు సభావత్ నిరంజన్ ప్రధాన కార్యదర్శి పల్సర్ శంకరయ్య కోశాధికారి నోముల రాములు డివిజన్ నాయకులు రంగారెడ్డి వెంకటేశ్వర్లు అహ్మద్ బాషా ఏ శ్రీనయ్య లక్ష్మయ్య బ్రాంచ్ ఉపాధ్యక్షులు మకట్లాల్ బి సత్యనారాయణ క్లియం చైర్మన్ ఏ ఎల్లయ్య ఏ యాదయ్య సభ్యులు ఎన్ శివ లాల్ కడారి యాదగిరి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణం లోని విద్యుత్ వినియోగదారులకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్ టి మల్లేశం సోమవారం ప్రకటనలో తెలిపారు. 33/11కేవి అందుగులపేట విద్యుత్ లైన్ మరమ్మతులు, విద్యుత్ లైన్ లను తాకుతూ, దగ్గరగా ఉన్న చెట్టుకొమ్మలను కట్టు వేయడం కొరకు మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం, యాపల్, కేకే 2, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, మార్కెట్, దీపక్ నగర్, శ్రీపతి నగర్, దొరల బంగ్లా, పాలచెట్టు, పులి మడుగు, అందుగులపేట, కోటేశ్వరరావు పల్లె, నార్లపూర్, బొక్కలగుట్ట, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని,అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



## హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం

మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం నేరెళ్ల పూర్ణచందర్ కిరణమై కుటుంబ సభ్యులు హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు వందమంది హనుమాన్ స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, హనుమాన్ దీక్షాదారులు కుర్రె మల్లికార్జున్, రజిత దంపతులు, నల్వాల సమ్మయ్య, నూనె సదానందం, ఆసంపల్లి నరేష్, కాంపెల్లి సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.



## జిల్లా నాయకులను కలిసిన సుబ్బారెడ్డి

విశాఖపట్నం వార్త మిర్రర్ మధురవాడలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ & రాజ్యసభ సభ్యులు శ్రీ వై వి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ సీఎం, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, పార్లమెంట్ సభ్యురాలు బీసెట్టి సత్యవతి, విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పల నర్సయ్య, ఉత్తరాంధ్ర జిల్లా ల నాయకులు ఉన్నారు.



## సుందర్య వర్ధంతి సభలు

విశాఖపట్నం వార్త మిర్రర్ సందర్భంగా నెలరోజుల సభలు పాటు సభలో వాడవాడలో జరపాలని నిలుపుమేరకు ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు పంది మెట్ట జంక్షన్లో కే మణి ఆధ్వర్యంలో బి సత్యవతి అధ్యక్షతన సుందరయ్య గారి చిత్రప టానికి సీనియర్ మహిళా కార్యకర్త బి సూరమ్మ గారు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం బాల బాలికలు దేశభక్తి గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో మహిళా సంఘ నేతలు మహిళలు బాల బాలికలు పాల్గొన్నారు.



## ఆక్రమించిన చెరువు భూమిని తిరిగి ఇవ్వాలని మత్స్య కార్మికుల డిమాండ్

నడిగూడెం, మే,20(వార్త మిర్రర్) : మండలంలోని వల్లాపురం గ్రామంలో చెరువు శిఖం భూమిని కొంత మంది భూకబ్జాదారులు ఆక్రమించారని మత్స్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. 1980 సంవత్సరంలో సొసైటీగా ఏర్పడిన ఈ చెరువును కొంత మంది ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలని పూర్తి సర్వే చేసి హద్దురాల నిర్ణయించాలని దరఖాస్తు చేయగా సోమవారం సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను సర్వే చేయకుండా ఆక్రమణదారులు అడ్డుకున్నారని మత్స్య కార్మికులు ఆరోపించారు.చెరువు ద్వారా సొసైటీ కి మాకు ఎంతో ఉపాధి కలుగుతుందని తద్వారా మా కుటుంబాలకు చెరువు వే ఆధారం అన్నారు. అలాంటి చెరువు భూమి కబ్జా గురించి విస్తీర్ణం తగ్గి నీటి నిల్వ తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సొసైటీ చెరువును కాపాడాలని సొసైటీ అధ్యక్షుడు కొప్పెర వెంకటేశ్వర్లు, చెరువు సభ్యులు కోరారు...

# చదివే కాదు శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు అవసరం





మిర్యాలగూడ, మే:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు వేసవికాలంలో చిన్నారుల కోసం ఉదయం వాలీబాల్, హ్యాండ్ బాల్ క్రీడల్లో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి క్రీడల్లో మెలకువలను నేర్పిస్తూ, తాము ఆడే క్రీడల గురించి పలు సూచనలు చేస్తూ, విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడలను నేర్పడంతోపాటు శిక్షణ శిబిరానికి వచ్చే వారికి దాతల సహాయంతో రోజు అరటి పండ్లతో పాటు ఇతర సంతులిత ఆహారాన్ని అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. గతంలో జిల్లా క్రీడా అధికారులు మిర్యాలగూడ పట్టణంలో గతంలో వివిధ క్రీడలకు సమ్మర్ క్రీడ శిక్షణ శిబిరాలను పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్, ప్రభుత్వ కళాశాల మైదానంలో వివిధ వివిధ క్రీడల్లో వేసవి క్రీడల శిక్షణ శిబిరాలు నిర్వహించి క్రీడల నిర్వహణకు క్రీడా సామాగ్రిని సమకూర్చేవారు కానీ ఇటీవల జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రెండు క్రీడలకే పరిమితం చేయడం శోచనీయం, కానీ క్రీడలను పిల్లలకు నేర్పించాలని ఉద్దేశంతో వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడల ప్రోత్సాకులు ఈ వేసవి క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తూ, క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కన్నబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, బాల్తి వెంకటరత్నం, సీనియర్ క్రీడాకారులు శంకర్, తదితరులు పాల్గొన్నారు



## కొమ్మేపల్లి గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు

దేవరకొండ మే 20 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లో ఇటీవల పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన ఎస్టి లంబాడ ఎరుకల విద్యార్థిని విద్యార్థులకు గొప్ప అవకాశం.దేవరకొండ మండలం కొమ్మే పల్లి గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకై ఈనెల 23వ తేదీన బాలురకు, ఈనెల 25వ తేదీన బాలికలకు మిర్యాలగూడ మండలం అవంతిపురం టిటి డబ్ల్యుయు ఆర్ జె సి కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆదేశించారు. దేవరకొండ మండలం కొమ్మేపల్లి టిటి డబ్ల్యుయుఆర్ జె సి కళాశాలలో బాలురకు అందుబాటులో ఎంపీసీ బైపిసి గ్రూపులో అందుబాటులో ఉన్నాయని మున్సిపల్ యేకుల రఘుపతి తెలిపారు. వివరాలకు 9866 040 238 ఈ నంబరును సంప్రదించాల్సిందిగా వారు కోరారు.



## మానికేశ్వరి నగర్ బస్తీలో దిగ్విజయంగా బొడ్రాయి పండుగ : గ్రేటర్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 20... మాణిక్యేశ్వరి నగర్ బస్తీలో బొడ్రాయి పండుగకు హాజరై పండుగను దిగ్విజయంగా పూర్తి ఆయన సందర్భంగా మానికేశ్వరి నగర్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలని టిఆర్ఎస్ గ్రేటర్ యూత్ విభాగం అధ్యక్షులు ఆలకుంట హరి, మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి పేర్కొన్నారు. అలాగే బొడ్రాయి పండుగను దిగ్విజయంగా జరపడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా యొక్క నమస్కారాలని పేర్కొన్నారు.

# నూతన పరిశోధనల్లో భాగస్వాములు కావాలి

### పోటీ ప్రపంచంలో సత్తా చాటాలి

### విద్యార్థులు, అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్స్‌కు ఓయూ వీసీ పిలుపు

### జెనెటిక్స్ విభాగంలో డీబీటీ-బిల్డింగ్ ల్యాబ్ ప్రారంభం

### మెరుగైన ఫలితాలు సాధించాలని ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ ఆకాంక్ష



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 20..... ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల్లో వస్తున్న అత్యాధునిక మార్పులు, అభివృద్ధిని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి.రవీందర్ పిలుపునిచ్చారు. ఓయూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, పీహెచ్‌డీ స్కాలర్స్ ఎప్పటికప్పుడు నూతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నూతన ప్రయోగాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఓయూలోని జెనెటిక్స్ విభాగంలో డీబీడీ-బిల్డర్ ప్రైమరీ సెల్ కల్చర్ ల్యాబ్ ఫెసిలిటీని ఉపకులపతి ప్రొఫెసర్ డి.రవీందర్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వంలోని బయోటెక్నాలజీ విభాగం సౌజన్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల్లోని సెంట్రల్, స్టేట్ యూనివర్సిటీల్లోని లైఫ్ సైన్స్ విభాగాలకు ఈ డీబీటీ సేవలు అందించనుందని తెలిపారు. బయో ఎకానమీలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ అందించనుందని చెప్పారు. ఈ ప్రోగ్రామ్‌తో మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ ప్రొఫెసర్ రెడ్యా నాయక్ పాల్గొన్నారు.

**డీబీటీ-బిల్డింగ్ ఏం చేయనుంది..?**

ఓయూకు డీబీటీ రూ.8.03 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులతో ఐదేళ్ల పాటు" డీబీటీ-బిల్డర్ ప్రోగ్రామ్-లైఫ్ సైన్సెస్ ప్రోగ్రామ్‌లో ఆధునిక పరిశోధన, బోధన" ప్రాజెక్టు కోసం వెచ్చించనున్నారు. ఈ ప్రోగ్రామ్‌కు జెనెటిక్స్, జువాలజీ, బయో టెక్నాలజీ విభాగాల నుంచి ప్రొఫెసర్ స్మితా సి.పవార్, ప్రొఫెసర్ జితేందర్ కె.నాయక్, ప్రొఫెసర్ కరుణ రుపులా కోఆర్డినేటర్‌లుగా వ్యవహరిస్తారు. వీరితో పాటు 7 లైఫ్ సెన్సెస్ విభాగాల నుంచి 18 మంది అధ్యాపకులు పరిశోధక సభ్యులుగా ఉంటారు. జీవశాస్త్రంలోని జీనోమిక్స్, నానో బయాలజీ, థెరాప్యుటిక్స్ శాస్త్రాల పరిశోధన రంగాల్లో వస్తున్న అభివృద్ధి, మార్పులు, నూతన పద్ధతులపై కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్స్‌కు శిక్షణ, సాంకేతిక సహకారం అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అత్యాధునిక పరికరాలు సమకూర్చడంతో పాటు నూతన ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే ఉన్న పరికరాల మరమ్మతులు, సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడుతారు.

**డీబీటీ-బిల్డింగ్ ఆశయాలు ఏంటి..?**

ప్రోగ్రామ్‌లో భాగంగా దేశంలోని వివిధ పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యంతోఅనుసంధానాన్ని పెంపొందిస్తారు. డిజిటల్ పీసీఆర్, సీడీ స్పెక్ట్రోమీటర్, అల్ట్రా సెంట్రీఫ్యూజ్, క్రిస్టాట్, ఆధునిక సర్వర్స్, వర్క్ స్టేషన్స్, డిస్కవరీ స్టూడియో సాఫ్ట్‌వేర్, సీఎల్‌సీ జీనోమిక్స్ సాఫ్ట్‌వేర్, ఫ్లోరోసెంట్ మైక్రోస్కోప్, CO2 ఇంక్యూబెటర్‌తో పాటు వివిధ పరికరాలు, సౌకర్యాలు సమకూర్చుతారు. జీనోమిక్స్ ల్యాబ్ పునర్‌నిర్మాణం, ఐవీసీ ద్వారా బయో ఇన్ఫర్మేటిక్స్ ల్యాబ్ స్థాయిని పెంచుతారు. బోధన పరిశోధన ప్రయోగశాల అభివృద్ధి చేయనున్నారు. అలాగే ఆధునిక వర్క్ స్టేషన్స్ ఏర్పాటు, గ్లాస్ హౌజ్ పునర్నిర్మాణం, టిష్యూ కల్చర్ సదుపాయలు, ఎనిమల్ హౌజ్ మెరుగుపర్చనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం.. ఏడుగురు ప్రాజెక్ట్ సిబ్బందిని నియమించారు. ఇందులో ఇద్దరు గ్రేడ్-2 ప్రాజెక్ట్ అసోసియేట్స్, ముగ్గురు గ్రేడ్-1 ప్రాజెక్ట్ అసోసియేట్స్, ముగ్గురు ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ ఉన్నారు.

# సేవరత్న జాతీయ అవార్డు 2024 ఎంపికైన సయ్యద్ అజ్మతుల్లా




దేవరకొండ మే 20 వార్తా మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ చెందిన సయ్యద్ అజ్మతుల్లా ( పాషా భాయ్) గతం 30 సంవత్సరాలగా వివిధ రంగాల్లో సేవలు చేసినందుకు గాను బహుజన సాహితి అకాడమీ వారు ఇతని సేవలను గుర్తించి సేవరత్న జాతీయ అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవ రత్న నేషనల్ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని సయ్యద్ అజ్మ తుల్ల తెలిపారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 20 : ఇబ్రహీంటన్నం పరిధిలో ఉన్నటువంటి రైస్ మిల్లులను సోమవారం పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసిన ధాన్యలను మీరు త్వరిత గతిన స్వీకరించించాలని రఘునందన్ స్పష్టం చేశారు. పొరుగు జిల్లాల నుంచి కూడా వడ్లు వస్తున్నాయని, ఆయా మిల్లుల వద్ద లారీలను 2,3 రోజు వరకు నిలపకుండా సాధ్యమైనంత త్వరిత గతిన ధాన్యలను దింపుకోవాలని సూచించారు. మిల్లులలో రోజువారి ధాన్యం దిగుమతి వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరచాలని స్పష్టం చేయడు జరిగింది.



## బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి, మే 20 : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనరసింహ్మ స్వామి బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించేందుకు సోమవారం ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నిరంజన్ రెడ్డికి ఆహ్వాన ప్రతం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ లక్ష్మీనరసింహ్మస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాల య కమిటీ చైర్మన్ నరేష్ యాదవ్, చిన్న, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్

దేవరకొండ మే 20 వార్తా మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను దేవరకొండ మండలం చింత బావి గ్రామ మాజీ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయానికి కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవాన్ని చాటి చెప్పేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని వారితో చర్చించారు.





## డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

పీ ఏ పల్లి మే 20 వార్త మిర్రర్ : పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ అనునిత్యం పేదల కోసమే తన సేవలను కొనసాగిస్తానని జన్మనిచ్చిన గ్రామానికి ఏదో ఒక మంచి చేయాలని ఉద్దేశంతో ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నానని డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు. పీఏ పల్లి మండలానికి చెందిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మండలంలోని దుగ్యాల గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుగ్యాల గ్రామంలో దాదాపుగా 210 ఉచిత వైద్య సేవలను వారికి అవసరమైన మందులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏ పల్లి మండలంలో అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులో నిర్వహిస్తామని గ్రామాలలో నిరుపేదలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ హెల్త్ క్యాంపులు దోహదపడతాయని ఆయన తెలిపారు. గ్రామాలలో రైతులకు ముఖ్యంగా పని రోజులలో కలిగే అనారోగ్య పరిస్థితులలో ఈ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదు నిరుపేదలు ఈ ఉచిత క్యాంపును వినియోగించుకోవాలని వారికి ఎల్లవేళలా సేవలందించడంలో తాను ముందు ఉంటానని డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి తెలిపారు.

# సమాచార హక్కు చట్టం-2005 దరఖాస్తుదారుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

## ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్






దేవరకొండ మే 20 వార్త మిర్రర్ : సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, ఈ చట్టం అమలు కోసం కృషి చేస్తున్న కార్యకర్తలపై బెదిరింపులు, భౌతికదాడులు, వేదింపులకు పాల్పడే అవినీతిపరులు, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు /పోలీస్ సూపరింటెండెంట్ లను ప్రభుత్వం ఆదేశించింది అని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు /పోలీస్ సూపరింటెండెంట్ లకు ఈ మేరకు ఉత్తర్వు (మెమో నెం:33086/ఆర్టీఐ ఎ/జిపిఎం & ఎఆర్/2010,జారీ చేసింది అని ఆయన అన్నారు. జిల్లా కలెక్టరు, పోలీస్ ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు జరిగితే వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి బాధితులను ఆదుకోవాలి అని నేరస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షలు పడేలా చూడాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులో పేర్కొంది అని ఆయన వివరించారు. సమాచార హక్కు దరఖాస్తుదారుల వలన, ఉద్యమకారుల వలన తమ అవినీతి బండారం బయట పడుతుందని కొందరు ఉద్యోగులు, అధికారులు వేధింపులకు, దౌర్జన్యలకు దిగుతున్న విషయం ప్రభుత్వం ద్రుష్టి కి వెళ్ళింది అని,ఇలాంటి అకృత్యలను నిరోధించడానికి జిల్లా కలెక్టరు, పోలీస్ కమిషనర్ /పోలీస్ సూపరింటెండెంట్ లు ప్రతి నెలా పరిస్థితి సమీక్షి%శీ%చి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది అని ఆయన తెలిపారు.ఈ విషయానికి విస్తృత ప్రచారం కల్పించి వేధింపులకు చెక్ పెట్టాలని ఆ ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టం చేసింది.అవినీతి, అక్రమ వ్యవహారాలు నడిపే ప్రభుత్వ ఉద్యోగులు తమపై దాడి జరిపే అవకాశం ఉన్నపుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమ రక్షణ కోసం తగిన ఏర్పాట్లు చేయమని కొరవచ్చని ప్రజలకు అధికార వర్గాలు తెలియజేయాలి అని వారు అన్నారు.అవసరమైతే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ /ఇండియన్ పినల్ కోడ్ లకు లోబడి తగిన చర్యలు తీసుకొమని సమాచార హక్కు చట్టం దరఖాస్తు దారులు /చట్టం అమలు కోసం పనిచేస్తున్న కార్యకర్తలు కొరవచ్చు అని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు /పోలీస్ సూపరింటెండెంట్ లు ఈ నేపథ్యంలో నమోదైన కేసులను ప్రతి నెలా తప్పాక పరిశీలించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు అని వారు తెలియజేశారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 21 క్రింద లేక ఈ చట్టం క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారం సమాచార హక్కు చట్టాన్ని మంచి కొరకై వినియోగిస్తున్న దరఖాస్తుదారులపై, చట్టాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్న కార్యర్తలపై ఎలాంటి దావాలు వేయడం, ప్రసిక్యూట్ చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం కుదరదు అని దరఖాస్తుదారు పై చర్యలు తీసుకొనే అధికారం సమాచార కమిషన్ సైతం లేదని న్యూ ఢిల్లీ హైకోర్టు ఒక కేసులో తీర్పు ఇచ్చింది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని అందరు ఉపయోగించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగుతున్న అవినీతి అక్రమాల నిర్మూలన కోసం కృషి చేసి చట్టాన్ని మరింత పటిష్టం చేయవల్సిన అవసరం ఎంతైనా ఉంది అనిఅదేవిదంగా ఇలాంటి ప్రత్యేక సమాచారం గురించి అందరిలోనూ అవగాహన పెంచే విదంగా తగిన చర్యలు తీసుకునే అవసరం ఎంత్తేనా ఉంది అని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ పేర్కొన్నారు.ప్రజలు సమస్యల పరిస్కారం కొరకు, సలహాలు సూచనలు కొరకు ఈ ఫోన్ నెం 9885122005 ను సంప్రదించగలరు అని ఆయన కోరారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిన నానాజీపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబార్








వార్త మిర్రర్ శంషాబాద్ : లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిన నానాజీపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబార్.సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎసిపి డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. కార్వాన్ కు చెందిన బర్కత్ ఆలీ. నానాజీపూర్ గ్రామంలో 500 గజాల స్థలంలో ఇంటి నిర్మాణంతోపాటు కాంపౌండ్ వాల్ నిర్మించడం జరుగుతుందని ఇంటి నెంబర్ కి సంబంధించి అతను గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక మొదట అరవై వేలు అడగడం జరిగిందని. గ్రామపంచాయతీ కార్యదర్శి కారోబారును కలవాలి అని చెప్పడంతో బాధితుడు కారోబారుని. సంప్రదించగా 50,000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో మరోమారు గ్రామపంచాయతీ కార్యదర్శి రాధికను బాధితుడు కలిసి. వేడుకోగా ఆమె 35000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించడం జరిగిందని. సోమవారం బాధితుడు నుండి నుండి గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక కారోబార్ బాలరాజు 35000 లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని తెలిపారు

# ప్రజల సమస్యలు పట్టించుకోని తహశీల్దార్



పీ ఏ పల్లి మే 20 వార్త మిర్రర్ : పీఏ పల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో సకాలంలో పనులు జరగక ప్రజలు చాలా అవస్థలకు గురవుతున్నారు. ప్రతిరోజు ఎన్నో సమస్యలతో ప్రజలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెప్పులు అరిగేలా తిరుగుతున్నా అధికారులు మాత్రం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎలక్షన్ డ్యూటీ అని చెప్పుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఒక్క అధికారి సంతకము కోసం రోజుల తరబడి తిరుగుతున్న ప్రజలు ఉన్నారు ఈ సమయంలో %వా%90 మీడియా ప్రతినిధి ముండ్ల యాదగిరి ఒక సామాన్య పౌరిడిగా తనకి జరిగిన ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. తన ప్లాట్ కీ సంబంధించిన మ్యాన్ వల్ పహాని కోసం ఏప్రిల్ 19 న పి.ఎ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అప్లై చేసుకున్నాడు. దానికోసం ప్రతిరోజు చెప్పులు అరిగేలా తిరిగినా ఫలితం లేదు ఎలక్షన్ డ్యూటీ అనీ పట్టించుకోకుండా నెల రోజులు గడిపారు. తేదీ 20/05/2024న వెళ్ళి తహసీల్దార్ శ్రీనివాస రావు నీ అడిగితే వారు అప్లై చేసుకున్న ఎవిడెన్స్ ఏమున్నాయి? అనీ అడిగారు, దానికి సమాధానంగా మరుసటిరోజే ఇస్తామన్నారు కాబట్టి ఏ ఎవిడెన్స్ పెట్టుకోలేదు అనీ చెప్పినందుకు అసభ్యకరంగా మాట్లాడుతున్నాడు. మళ్ళీ అప్లికేషన్ పెట్టు అంటూ దురుసుగా మాట్లాడడం జరిగింది. ఒక సామాన్యుడు తహసీల్దార్ కార్యాలయం లో పడుతున్న ఇబ్బందులు చాలా ఉన్నాయి. అసలు చదువురాని రైతులు ఎంతోమంది తమ సమస్యలకు పరిష్కారం అడగలేక ప్రశ్నించే దైర్యం లేక ఇబ్బందులు పడుతుంటే ప్రజలకు సేవ చేయవలసిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం వాళ్ళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కాలయాపన చేస్తున్నారు అనీ %వా%90 మీడియా ప్రతినిది యాదగిరి తన ఆవేదని వ్యక్త పరిచాడు. ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగులపై వెంటనే చర్య తీసుకోవాలని కోరారు.

# కార్మిక కాలనీలలో త్రాగు నీటికి కటకట

## చేతి పంపుపై ఆధారపడుతున్న కార్మిక కుటుంబాలు ఫిర్యాదు చేసిన పట్టించుకోని సింగరేణి అధికారులు





మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : కార్మికుల సంక్షేమం కొరకుసింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడు కృషి చేస్తామని చెబుతున్న సింగరేణి యాజమాన్యం క్షేత్రస్థాయిలో దాన్ని అమలు చేయడం లేదని ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. ఏరియాలోని 1వ జోన్, భగత్ సింగ్ నగర్ లోని సింగరేణి క్వార్టర్ లకు గత కొద్ది రోజులుగా పంపులు సరిగా రాకపోవడంతో కార్మికులు,కార్మిక కుటుంబాలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయమై పలుమార్లు ఏరియా సివిల్ విభాగంలో ఇప్పటికే మూడు సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ,అధికారులు పట్టించుకోవడంలేదని కార్మికులు, కార్మిక కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. సివిల్ అధికారుల తీరుతో కార్మిక కుటుంబాలు ప్రతిరోజు తమ నిత్య నీటి అవసరాలు తీర్చుకోవడం కొరకు సమీప బోరింగ్ లపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రకృతి విరుద్ధంగా భూగర్భ గనిలో పని చేస్తూ, దేశానికి వెలుగునిచ్చే కార్మికుల సంక్షేమాన్ని, సమస్యలను అధికారులు, కార్మిక సంఘాలు పట్టించుకోకపోవడం బాధాకరమని కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తుంది. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, గెలిచిన అనంతరం కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని కార్మికులు, కార్మిక కుటుంబాలు వాపోతున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు స్పందించి, కార్మికుల కుటుంబాలకు సక్రమంగా నీటి సరఫరా అయ్యేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.



## నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పట్ల గళమెత్తే అభ్యర్థికే ఓటు వెయ్యండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్

దేవరకొండ మే 20 వార్త మిర్రర్ : వరంగల్ – ఖమ్మం –నల్గొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసు, ఎస్బిఐ లో పట్టభద్రులను ఓటును అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలూ నాయక్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి బీజేపి అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి క్రమ సంఖ్య ఒకటిలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వ పక్షాన నిలిచి దేశ యువత భవిత కోసం, భారతదేశ ప్రతిష్టను పెంచడం కోసం అవిశ్రాంతంగా పనిచే మోడీకి మద్దతునిచ్చే పట్టభద్రులుగా ఈ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల పక్షాన నిలబడి, మీ డిమాండ్లను నెరవేర్చడం కోసం, హక్కులను కాపాడడం కోసం పనిచేసే గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్ పట్టణ ఉపాధ్యక్షులు గంజి హరి, బోడ శ్రీశైలం, కొమ్ము వెంకటయ్య, జెపి, బిక్షపతి తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రక్త దానం ప్రాణదానం-కోరుట్ల సేవాదల్



కోరుట్ల వార్త మిర్రర్, మే 20 : కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లాస్యప్రియా అనే యువతికి బి,పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదళ్ సభ్యుడు చిలివేరి మహేష్ 4వ సారి తన రక్తాన్ని దానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా రక్తదానం చేసిన మహేష్ ని వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది,రోగి బంధువులు తదితరులు అభినందించారు.



## చెరుకుపల్లి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

డిండి మే 20 వార్త మిర్రర్ : ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం చెరుకుపల్లి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీలి చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లవేళలా విద్యార్థులకు,యువతకు అందుబాటులో ఉంటుందని , యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూం సుమిత్ రెడ్డి, ఎస్సీ సెల్ అద్యక్షులు అవుట మల్లేష్, సీపీఐ నాయకులు గోవర్ధన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రేమ్ కుమార్,అడపాల రాంరెడ్డి,ముసిని సత్య,గోరేటి సోమయ్య. మహమ్మద్ వహీద్, షైక్ చాంద్,నక్క శ్రీను,ముడి శేఖర్,మీసాల ప్రదీప్,ముడి విజయ్, శ్రీను, హనుమంతు, అంబేత్కర్ యువజన సభ్యులు,చెరుకుపల్లి స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు పాల్గొన్నారు..





## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సాధికారత సాధ్యం

మందమర్రి మే 20: వార్త మిర్రర్ ప్రతినిధి : మహిళలు ఆర్థికంగా ఏదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఎస్ఐఈటి) హైదరబాద్ ఇంచార్జ్ డాక్టర్ రవికాంత్ రావు తెలిపారు. సోమవారం వయోజన విద్యా శాఖ, లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖీ ఆద్వర్యంలో నడుస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా అభ్యాసకులతో మాట్లాడి, శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి పోటీప్రపంచంలో మహిళలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని తద్వారా వారికి అనువైన రంగంలో రాణించవచ్చునన్నారు. మహిళలు విద్యను అశ్రద్ధ చేయకూడదని ఓపెన్ డిగ్రీ, ఇంటర్ చదువుకునేందుకు వయస్సు అడ్డం కాదని, అదిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మంచిర్యాల తిరుపతి, వయోజనవిద్యా శాఖ సంచాలకులు అజ్మీరా పురుషోత్తం నాయక్, ఎస్ఓ ఎస్ఎన్ మూర్తి, మంచిర్యాల లయన్స్ క్లబ్ సఖి అధ్యక్షురాలు బండ శాంకరీ, డిఅర్పి లుఆర్ ప్రకాశం, ఈ సువర్ణ, సుందిళ్ల రమేష్, శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, కన్వీనర్ ఉప్పులేటి నరేష్, ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించిన మాజీమంత్రి హరీష్‌రావు

**తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు**

**విద్యావంతులు నిరుద్యోగులు ఆలోచనతో ఓటు వెయ్యండి**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి ని గెలిపించండి**

**విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**





దేవరకొండ మే 20 వార్తా మిర్రర్ : దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ మృతి బాధాకరమని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. దేవరకొండలో సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాసంలో కనిలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన నివాసంలోనే ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వంద రోజుల హామీలు అమలు కాలేదని విద్యార్థి భరోసా కార్డు రాలేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, స్కూటీ లుఅమలు చేయడంలో వారు చేతులెత్తేసారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ హామీ కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు కాలేదని ఆయన అన్నారు. ఉద్యోగులకు మూడు డిఏలను ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క డీఏ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులను మోసం చేసిందని కనీసం రిటైర్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ లు ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా రానున్న ఎమ్మెల్సీ పట్టభద్రులు ఎన్నికల్లో విద్యావంతులు నిరుద్యోగులు ఆలోచన చేసి మీ ఓటుతో గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేయడం అంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లు అవుతుందని ఆయన అన్నారు. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలకు ఫీజు రీ అంబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యజమాన్యాలు ఇబ్బంది పడుతున్నాయని యజమాన్యాలు విద్యావంతులు ఆలోచన చేసి తమ అమూల్యమైన ఓటును వేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు 100 కోట్లు ఇస్తామని 100 పైసలు ఇవ్వలేదు ఇలాంటి అసమర్ధత కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు చేతలు గడప దాటలేదు అని ఆయన ఎద్దులు చేశారు. గ్యారంటీలో అమలు చేయకుండా మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లేపాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేష్ రెడ్డిని గెలిపించాలని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఎక్కడ ఇచ్చారో బిజెపి పార్టీ నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి 30 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఒక నోటిఫికేషన్ వెయ్యకుండా ఎలా ఉద్యోగాలు ఇచ్చారు ఆయన సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే రాకేష్ రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎమ్మెల్యే లు, కార్యకర్తలు నాయకులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు..

## టెట్ పరీక్ష కేంద్రాలను సొంత జిల్లాలో ఏర్పాటు చేయకపోవడంతో అభ్యర్థుల అయోమయం

**బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దశరథ**

మిర్యాలగూడ, మే 20:- (వార్త మిర్రర్) ఉపాధ్యాయ నియమాక, పదోన్నతుల కోసం విద్యాశాఖ అధికారులు నిర్వహించనున్న టెట్ పరీక్ష కేంద్రాల కేటాయింపు ఇబ్బందికరంగా వున్నాయని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు కోరుకున్న విధంగా సొంత జిల్లాలకు కేటాయించాల్సి ఉన్నప్పటికినీ ఆయా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా హైద్రాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, సంగారెడ్డి, మల్కాజ్ గిరి, వరంగల్ జిల్లాలకు కేటాయించారని చెప్పారు. పరీక్షా ఆన్లైన్ జరుగుతున్నదని నల్గొండ, సూర్యాపేట, కోదాడ, మిర్యాలగూడ ప్రాంతాలలో ఆన్లైన్ పరీక్ష నిర్వహణకు అవకాశం వున్న దూర ప్రాంతాలకు పరీక్షా కేంద్రాలు కేటాయించి ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసమని విద్య శాఖ అధికారులను ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారుల తప్పిదాల వల్ల ఉపాధ్యాయులు ఆందోళనలో వున్నరని మరో మారు పరీక్ష కేంద్రాల అస్తవ్యస్త కేటాయింపుతో ఉపాధ్యాయులు విద్యశాఖ తీరుపై ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. ఉపాధ్యాయ పదోన్నతుల్లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ కు టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధన లేకపోయిన ముందస్తు ప్రకటన విద్యాశాఖ అధికారులు చేయకపోవడంతో వేలాది మంది ఉపాధ్యాయులు ఆందోళనతో టెట్ పరీక్ష కోసం దరఖాస్తులు చేసి ఆర్ధికంగా నష్టపోయారని పేర్కొన్నారు. పరీక్షా రాయడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి టెట్ పరీక్ష కేంద్రాలను సొంత జిల్లాలకు లేదా సమీప జిల్లాలకు కేటాయించాలని కోరారు.

## తీన్మార్ మల్లన్న కే మా మద్దతు: పిజేప మల్లన్నను భారీ మెజారిటీ తో గెలిపించాలి : వై వి



నడిగూడెం ,మే 20(వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం,నల్గొండ,వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించడంలో తీన్మార్ మల్లన్న ప్రముఖ పాత్ర పోషించారని ,జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతూ అనేక రకాల ఇబ్బందులు పడ్డ తీన్మార్ మల్లన్న బాధలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటీ చేసే అవకాశం కల్పించిందని ప్రజా సమస్యలపై పోరాడే మల్లన్న గెలుపుకు ప్రతి జర్నలిస్ట్ మిత్రులు, కృషి చేయాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వీరాంజనేయులు కోరారు.

## చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం తథ్యం: శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్



శంకర్‌పల్లి: మే 20: (వార్త మిర్రర్): చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం తథ్యం అని శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో కీలకమన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతీ ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకి డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు వస్తాయని, కేంద్రంలో మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేస్తారని జోస్యం చెప్పారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

# బడా బిజినెస్ స్కూళ్లలో ఐఎస్‌బీ టాప్

## ఎఫ్‌టీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కస్టమ్ ర్యాంకింగ్ 2024 జాబితా విడుదల




న్యూఢిల్లీ, మే 20: దేశవ్యాప్తంగా ఉన్న టాప్ బిజినెస్ స్కూళ్లలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) తిరిగి తన తొలి స్థానాన్ని దక్కించుకున్నది. దేశీయంగా ఉన్న బిజినెస్ స్కూళ్లలో తొలి స్థానంతోపాటు ఆసియా వ్యాప్తంగా ఉన్న స్కూళ్లలో రెండో స్థానం లభించింది. ఫైనాన్షియల్ టైమ్స్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్‌కస్టమ్ ర్యాంకింగ్ 2024 విడుదల చేసిన జాబితాలో ఈ విషయాన్ని వెల్లడించింది. రెండోస్థానం ఎమ్లియన్ బిజినెస్ స్కూల్‌కు లభించింది. ఆ తర్వాతి స్థానాల్లో యార్క్ యూనివర్సిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) బెంగళూరు, ఐఐఎం అహ్మదాబాద్, ఐఐఎం ఇండోర్‌లు ఉన్నాయి.

**అంతర్జాతీయంగా 26వ స్థానం**

అంతర్జాతీయ బిజినెస్ స్కూళ్లలోనూ ఐఎస్‌బీ సత్తాచాటింది. గడిచిన సంవత్సరంలో 29వ స్థానంలో ఉన్న ఐఎస్‌బీ ర్యాంక్..ఈసారికిగాను మూడు స్థానాలు ఎగబాకి 26వ స్థానానికి చేరుకున్నది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్-100 బిజినెస్ స్కూళ్లకు ఈ ర్యాంకులు ఇచ్చినట్లు తెలిపింది. ముఖ్యంగా ఆయా బిజినెస్ స్కూళ్లు ఆఫర్ చేసే కోర్సులు, వ్యాపార వర్గాలు, కార్పొరేట్ క్లయింట్ల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చింది. కనీసంగా 10 క్లయింట్లు ఉన్న బిజినెస్ స్కూళ్ల పనితీరు ఆధారంగా ఈ ర్యాంక్‌లను ఇచ్చింది. వాటిలో ఐదు క్లయింట్ల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ ర్యాంక్‌లు ఇచ్చింది. బోధన పద్దతులు, మెటీరియల్స్, డబ్బుకు ఇచ్చే విలువ, ప్రీపరేషన్, ప్రోగామ్ డిజైనింగ్, అంతర్జాతీయ క్లయింట్ల ముఖ్యమైన నిబంధనల గిటురాయిగా తీసుకున్నది. భారత్‌తోపాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని సృష్టించే వ్యాపారాలను నిర్మించడానికి, వృద్ధిచేయడానికి నిర్మించే ఎగ్జిక్యూటివ్‌లను ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ తయారు చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు, సమాజంలో పరివర్తనాత్మక మార్పు ను ప్రభావం చేయడానికి అవసరమైన జ్ఞానం, ప్రవర్తనలతో అభ్యాసకులను సన్నద్ధం చేయడంలో ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ నిబద్ధత చాటుతున్నది. అధునాతన అభ్యాస బోధన విధానాలు, ప్రపంచ స్థాయి అధ్యాపకుల నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన, అభ్యాసకుల కేంద్రీకృత ఫలితాలు సృష్టించడానికి మరింత ప్రయత్నిస్తాం.



## క్రైమ్, కామెడీ గం గం గణేశా

'నేను ఇప్పటివరకూ రియలిస్టిక్, నేచురల్ సినిమాలే చేశా. 'గం గం గణేశా'లో తొలిసారి ఎనర్జిటిక్ కేరక్టర్‌తో వస్తున్నా. ఇది టిపికల్ జోనర్. క్రైమ్, కామెడీ నేపథ్యంతో కూడిన కథ. ఎక్స్‌ప్రెస్‌రాజా, రన్‌రాజారన్, స్వామిరారా, ఏజెంట్ సాయిశ్రీనివాస్ ఆత్రేయ.. ఈ తరహా సినిమాలు చూసిన ఫీల్ కలుగుతుంది. నా ప్రీవియస్ మూవీ 'బేబీ'తో అస్సలు పోలికుండదు. అందరి మంచి కోరుకునే మనసున్న వ్యక్తి మా దర్శకుడు ఉదయ్. ఈ సినిమా ఆయనకే కాదు, టీమ్ మొత్తానికి పెద్ద బ్రేక్‌గా నిలుస్తుంది' అని ఆనంద్ దేవరకొండ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'గం గం గణేశా' ఈ నెల 31న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. రచయిత విజయేంద్రప్రసాద్, దర్శకులు వంశీ పైడిపల్లి, సాయిరాజేశ్ అతిథులుగా హాజరై చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. ఇంకా యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు. ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో కరిష్మ, వెన్నెల కిశోర్, సత్యం రాజేశ్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఆదిత్య జవ్వాడి, సంగీతం: చేతన్ భరద్వాజ్.

## మనోజ్ ది బ్లాక్ స్వార్డ్



'దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ వెండితెరపైకి వస్తున్నాను. ఏదైనా కొత్తగా డిఫరెంట్‌గా చేయడం నాకిష్టం. అందుకే డబ్బుకోసం కాకుండా నచ్చిన సినిమాలనే వెతుక్కుంటూ వెళ్లాను. మళ్లీ సినిమాను చేయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాను. ఓపికగా ఎదురు చూశాను. అలాంటి సమయంలో దర్శకుడు కార్తీక్ ఈ కథ చెప్పాడు.' అని మంచు మనోజ్ తెలిపారు. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఆయన నటిస్తున్న చిత్రం 'మిరాయ్'. ఇందులో మనోజ్ ప్రతినాయకుడిగా నటిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలోని మనోజ్ లేటెస్ట్ అవతార్‌ని మేకర్స్ రివీల్ చేస్తూ, 'మంచు మనోజ్ ది బ్లాక్ స్వార్డ్'గా ఫస్ట్‌లుక్ గ్లింప్‌ను హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఈ గ్లింప్‌లో మనోజ్ అత్యంత పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. మనోజ్ ఇంకా మాట్లాడుతూ 'తేజ సజ్జాకి థ్యాంక్స్ చెప్పాలి. 'ఈ సినిమాలో నువ్వు, నేను చేయాలి అన్నా.. కథ విను' అని అడిగాడు. ముచ్చటగా అనిపించింది. కథ అయితే నెక్ట్స్ లెవల్. ఇది రెండు పార్టులుగా వస్తుంది. తొలిపార్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ 18న విడుదల అవుతుంది. ఓ చారిత్రాత్మక నేపథ్యం చుట్టూ తిరిగే ఈ కథను కార్తీక్ అద్భుతంగా మలిచాడు.' అని తెలిపారు మంచు మనోజ్. ఇంకా యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు. సూపర్‌యోధగా తేజ సజ్జా నటిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.



## ఎన్టీఆర్-నీల్ ఆగస్ట్‌లో షురూ

ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ కాంబినేషన్ ప్రకటన వచ్చిన నాటినుంచీ.. సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా.. థియేటర్లలో సినిమాను ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు, సినీప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించాయి. ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చేసింది. 'ఎన్టీఆర్‌నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్టు సోమవారం మేకర్స్ ప్రకటించారు. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ సినిమా షూటింగ్‌ను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించనున్నట్టు అభిమానులకు తీపి కబురు చెప్పారు మేకర్స్. ప్రస్తుతం ప్రశాంత్‌నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారట. అది కూడా చివరిదశకు చేరుకుందట. తారక్ మాస్ ఇమేజ్‌ని దృష్టిలోపెట్టుకొని, 'కేజీఎఫ్' ఫ్రాంచైజీకి దీటుగా భారీ స్కేల్‌తో, అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ చెబుతున్నారు. మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. సినీప్రియులు, అభిమానుల అంచనాలను మించేలా ఈ సినిమా ఉండబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038